# రాజీనామాకు కట్టుబడతావా..!

ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నాం..

అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన హరీష్ రావు

మాట నిలబెట్టుకుంటావా..

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

**వీపనగండ్ల జులై 19 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఆగష్టు లోపు చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అసెంబ్లీలో ఆరడుగుల హరీష్‌రావు చెప్పారు. దానికి ఆయన ఈరోజు కట్టుబడతావా అని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. శుక్రవారం నాడు వీపనగండ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హరీష్ రావు ఎదైతే సవాలు విసిరారో దాని ప్రకారం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో ఒకటైన రైతు రెండు లక్షల రుణమాఫీని 18వ తేదీ నుండి ప్రారంభించడం జరిగిందని దీన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకోని రుణమాఫీ చేయడం జరుగుతుందని మొదటి దపాగా లక్ష రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని మిగతా లక్ష రూపాయలు ఆగష్టు 15 లోపల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆ మాటకు ఆయన కట్టుబడతారా అని




సంగినేనిపల్లి లో వర్షంలో
ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి

ఆయన అన్నారు. అయితే హరీష్ రావు మాట మార్చి మాట్లాడుతున్నాడని అది ఆయన విజ్ఞతకే వదిలి పెడుతున్నట్లు ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. 70 సంవత్సరాల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను పరిపాలన చేసినటువంటి ప్రభుత్వాలు 70 వేల కోట్లు అప్పు చేయగా గత పది సంవత్సరాలు తెలంగాణ ఏర్పాటున తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 లక్షల కోట్ల రూపాయలను అప్పు చేసిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అయితే సంవత్సరానికి 60 వేల కోట్లు అప్పును తీర్చవలసి వస్తుందని నెల లెక్కల లెక్కవేస్తే 5 వేల కోట్లు అవుతున్నాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 7 నెలలలో 35 కోట్ల అప్పును చెల్లించడం జరిగిందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు. ఈ పైసలు ఉంటే ఈ రోజు ప్రజల అవసరాలకు ఉపయోగ పడేవి కావా అని ఆయన ప్రశ్నించారు. ఈ రకంగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన టిఆర్ఎస్ పార్టీ ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు ఎట్లా అమలు చేస్తుందని ఎదవ చేశారని ఆయన అన్నారు. వాటిలో ఒక్కొక్కటిగా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు ఇంతకన్నా ముందు సంగినేనిపల్లి గ్రామంలో ఇల్లు తిరిగి వర్షం పడుతున్నప్పటికి ప్రజల స్థితిగతులను తెలుసుకొని రాబోవు రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మాంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహిళలు ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఇంటి స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని మహిళలకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు రావుల నారాయణ రెడ్డి ,మాజీ రైతుబంధు అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, సంగినేనిపల్లి మాజీ ఎంపిటీసీ ఇంద్రకంటి వెంకటేష్ , సంగినేనిపల్లి చిన్నారెడ్డి, రామిరెడ్డి, రఘునాథ రెడ్డి, రవీందర్ రెడ్డి బాల్‌రెడ్డి, నక్క విష్ణు , గోపి, వంగల వెంకటరెడ్డి, పోతుల వెంకటరెడ్డి, మహేష్ నాయుడు, వీపనగండ్ల మాజీ సర్పంచ్ గంగిరెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



- జూరాలకు చేరుతున్న వరద..
- ఆల్మట్టి నుంచి 65వేల క్యూసెక్కుల విడుదల
- నారాయణపూర్ నుంచి 22క్రస్ట్ గేట్ల ద్వారా 68వేల క్యూసెక్కులు దిగువకు..
- జూరాల ప్రియదర్శినిలో 5.760 టీఎంసీల నిల్వ
- ఏడు యూనిట్లలో 276 మెగావాట్ల విద్యుదుత్పత్తి
- శ్రీశైల జలాశయంలో 807అడుగలకు చేరిన నీటిమట్టం

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

# కృష్ణమ్మ పరవళ్లు..



**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై 19, ప్రభాతవార్త :** కర్ణాటకలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్ల తొక్కుతున్నది. దీంతో కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు జలకళ సంతరించుకుంటున్నది. కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టుకు వరద కొనసాగుతున్నది. శుక్రవారం 48వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా, దిగువకు 65వేల క్యూసెక్కులు వదిలారు. అలాగే నారాయణపూర్ ప్రాజెక్టు పరిసరాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా 62వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. దీంతో ప్రాజెక్టు నుంచి 22గేట్లు ఎత్తి 68,810 క్యూసెక్కులు దిగువకు వదిలారు. నారాయణపూర్ పూర్తి సామర్థ్యం 492.25 మీటర్లు, 33.313టీఎంసీలు, కాగా ప్రస్తుతం 3.391టీఎంసీలుగా ఉన్నది.

**జూరాలకు..**

ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయినిగా మారిన జూరాల ప్రాజెక్టుకు వరద ప్రారంభమైంది. జూరాల జలాశయానికి ఎగువన, అటు కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జూరాల జలశయానికి వరద నీరు వచ్చి చేరుతున్నది. డెడ్ స్టోరేజీకి చేరిన జూరాలలో వరద ప్రారంభం కావడంతో ఉమ్మడి పాలమూరుకు సాగు,తాగునీటి అవసరాలు తీరనున్నాయి. శుక్రవారం 6గంటల సమాచారం ప్రకారం 65వేల క్యూసెక్కుల వరద డ్యాంకు చేరింది. అవుట్‌ఫ్లో 37905 క్యూసెక్కులుగా నమోదైంది. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 318.516 కాగా ప్రస్తుతం 316.670మీటర్లుగా ఉన్నది. అదేవిధంగా 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 6.202 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. అయితే జూరాలకు ఎగువన ఉన్న ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండకపోవడంతో గేట్లు ఎత్తలేదు. భారీ వర్షానికి వరద స్వల్పంగా వరద వచ్చిచేరుతున్నట్లు అధికారులు తెలిపారు. జూరాలకు వరద వచ్చి చేరుతుండడంతో అధికారులు విద్యుదుత్పత్తిని ప్రారంభించారు. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని ఏడు యూనిట్లలో 276 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగింది. జూరాల నుంచి భీమా లిఫ్ట్ -1కు 1300 క్యూసెక్కులు, భీమా లిఫ్ -2కు 750, సమాంతర కాలువకు 600, నెట్టెంపాడు 1500క్యూసెక్కులు విడుదల చేశారు.

**శ్రీశైలం జలాశయానికి..**

శ్రీశైలం డ్యాంకు స్వల్పంగా వరద కొనసాగుతున్నది. 32673 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా తెలంగాణ పవర్ హౌజ్‌కు 7063 క్యూసెక్కుల నీటిని విడుదల చేపి విద్యుదుత్పత్తి ద్వారా నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 3గంటల సమాచారం ప్రకారం శ్రీశైలం జలాశయ నీటిమట్టం 885అడుగులు, 215.807 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 807.90 అడుగులు, 33.1089 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది.

## సమగ్ర గ్రామాభివృద్ధి ప్రాజెక్టును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతినిధి జులై 19 ప్రభాతవార్త:** సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా భవిష్య భారత్, ఎల్టిఐ మైండ్ ట్రీ ఫౌండేషన్ తో కలిసి, నీతి అయోగ్ ఆశావహ బ్లాక్స్ ప్రోగ్రామ్ ఎబిపి, కింద సమగ్ర గ్రామాభివృద్ధి ప్రాజెక్టును ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నీతి అయోగ్ సంపూర్ణత అభియాన్ లక్ష్యాలకు అనుగుణంగా గట్టు మండలంలోని



కలెక్టర్‌ను కలిసిన నీతి అయోగ్ అధికారులు

12 దత్తత గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంపూర్ణత అభియాన్ లక్ష్యాలలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో భవిష్య భరత్ 10 గ్లూకో మీటర్లు , 4000 స్ట్రిప్స్ లాన్సెట్లను కలిగిన 10 బాక్సులను భవిష్య భారత్ సభ్యులు జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గట్టు మండలంలో సంస్థ ద్వారా గ్రామస్తుల ఆరోగ్యం మెరుగుపరిచే దిశగా చేపట్టనున్న పనులపై భవిష్యత్తు ప్రణాళికలను సభ్యులు కలెక్టర్‌కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవిష్య భరత్ సలహాదారు డా.జయంత్, ఉపాధ్యాయ, రాష్ట్ర సమన్వయకర్త వినయ్, నీతి అయోగ్, సమన్వయకర్త అఫ్జల్ పాల్గొన్నారు.

## రెండో రోజు 23మంది గైర్హాజరు..


- ఉమ్మడి జిల్లాలో కొనసాగుతున్న డీఎస్సీ పరీక్ష
- మొత్తం 730మంది అభ్యర్థులకుగానూ 707మంది హాజరు
- కేంద్రాలను తనిఖీ చేసిన కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్

**మహబూబ్‌నగర్‌బ్యూరో,జూలై19,ప్రభాతవార్త:**డీఎస్సీ పరీక్ష రెండోరోజు ప్రశాంతంగా కొనసాగింది. ఉమ్మడి జిల్లాలో ఉమ్మడి జిల్లాలో రెండు కేంద్రాలకుగానూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లి వద్ద ఉన్న ఫాతిమా విద్యాలయంలో షిఫ్ -1లో 12 మంది షిఫ్ట్-2లో ముగ్గురు గైర్హాజరు కాగా, ధర్మాపూర్ వద్ద ఉన్న జేపీఎన్‌సీఈలో షిఫ్ట్ -1లో ఏడుగురు, షిఫ్ట్-2లో ముగ్గురు గైర్హాజరయ్యారు. మొత్తం రెండు కేంద్రాల్లో కలిపి 23మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. మొత్తం 730మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 707 మంది హాజరయ్యారు. ఈమేరకు పరీక్షా కేంద్రాలను కేంద్రాలను శుక్రవారం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వెంకట నర్సింహారెడ్డి సందర్శించారు. ఆయన వెంట డీఈవో రవీందర్, జిల్లా అధికారులు ఉన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష నిర్వహణకు సంబంధించి ఎస్పీ జానకి ధరావత్ ఆధ్వర్యంలో కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. మొదటి విడుత ఉదయం 9గంటల నుంచి 11:30గంటల రెండో సెషన్ వరకు మధ్యాహ్నం 2గంటల నుంచి 4:30గంటల వరకు పరీక్ష కొనసాగింది. పరీక్ష సమయానికంటే 15నిమిషాలు ముందుగానే గేట్లు మూసేసారు.

## ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 19 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ బాధ్యతలను ఈ నెల 4న స్వీకరించిన తర్వాత శుక్రవారం సాయంత్రం మొదటిసారి జెడ్పీ కార్యాలయాన్ని కలెక్టర్ అకస్మికంగా సందర్శించారు. జెడ్పీ పాలక వర్గం పదవి కాలం పూర్తి కావడంతో కలెక్టర్‌ను ప్రత్యేక



జెడ్పీ సీఈఓతో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ నెల 4న కలెక్టర్ ప్రత్యేకాధికారి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అకస్మికంగా చేరుకొని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ముఖ్య కార్యనిర్వహణాధికారి గోపాల్‌నాయక్ కలెక్టర్‌కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ చాంబర్‌లో జెడ్పీ సీఈఓతో కలెక్టర్ సమావేశమయ్యారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని, జిల్లా పరిషత్ పరిధిలోని అత్యవసరమైన పనులను -మిగతా4లో..

# విద్యారంగంలో పరమేశ్వర్ రెడ్డి సేవలు మరువలేనివి

**గద్వాల ప్రతినిధి జులై 19 ప్రభాతవార్త:** రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్ రెడ్డి సేవలు మరువలేనివని, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. గద్వాల బృందావన్ గార్డెన్స్ పూడూరు జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, పిఆర్‌టియు జిల్లా నాయకులు పరమేశ్వర్ రెడ్డి పదవివిరమణసభకు మహబూబ్‌నగర్ ఎంపీ డీకేఅరుణ,టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి,మాజీఎమ్మెల్సీ పూలరవీందర్,పిఆర్‌టియు నేత పరమేశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఎంపీ డీకే అరుణ పరమేశ్వర్ రెడ్డి శేష జీవితం మరింత సుఖంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను కేంద్రం పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసాను ఇచ్చారు. పరమేశ్వర్ రెడ్డి పదవి విరమణ సన్మాన సభకు విశిష్ట అతిథిగా హాజరైన అరుణమ్మను పరమేశ్వర్‌రెడ్డితో పాటు, పిఆర్టియు నేతలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. పదవి విరమణ తర్వాత పరమేశ్వర్ రెడ్డి శేషజీవితం సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల ప్రధాన సమస్య ఇన్కమ్ టాక్స్ తగ్గింపును కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్తానని డీకే అరుణ అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నావంతు కృషి తప్పక ఉంటుందన్నారు. పరమేశ్వర్ రెడ్డి కోసమే ఇవాళ గద్వాల కు వచ్చానని ఎంపి డీకే అరుణ అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం ఇప్పటికీ కట్టుబడి ఉన్నాను అన్నారు. వెనుకబడిన గద్వాల్ జిల్లాలో గట్టులో అక్షరాస్యత సాధించామని మహిళా డిగ్రీ, ఇంటర్, ఇతర కాలేజీలు ఏర్పాటు చేసుకోగలిగాము అన్నారు. అన్ని మండలాల్లో విద్యాభివృద్ధికి కలిసికట్టుగా ముందుకు వెళ్లామన్నారు. యూనియన్‌లకు అతీతంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించుకోగలిగామన్నారు. నేను మంత్రిగా జిల్లాలో ప్రతి సమస్యను పరిష్కరించాను అన్నారు. 1996 లోనే పార్లమెంటు పోటీ చేశానని, అప్పట్లో తక్కువ ఓట్లతో ఓడిపోవడం జరిగిందన్నారు. మహబూబ్‌నగర్‌లో నా ఓటమికి కుట్రలు చేసినప్పటికి ప్రజలు నాకు అండగా నిలిచారన్నారు. ఎన్ని రకాలుగా ప్రజలను కాంగ్రెస్ మభ్యపెట్టినా నా గెలుపును కాంగ్రెస్ ఆపలేకపోయారన్నారు. డీకే అరుణ ఉంటేనే పాలమూరు అభివృద్ధి సాధ్యం అని ప్రజలు నమ్మారు, కాబట్టి మూడోసారి సిఎం ఇలాఖాలో గెలిచి చరిత్ర సృష్టించాలని అన్నారు. నా గెలుపు పై అందరిలో ఐపీఎల్ 20/20 మ్యాచ్‌లో నడిచిందన్నారు. ఎల్లప్పుడూ విద్యాభివృద్ధికి పరమేశ్వర్‌రెడ్డి పాటుపడుతారన్నారు. రిటైర్మెంట్ పొందిన పరమేశ్వర్ రెడ్డి సేవలు మున్ముందు విద్యారంగ అభివృద్ధికి అందించాలన్నారు. జిల్లా అధ్యక్షులు తిరుమల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపి డీకే అరుణ

## రెండో రోజు 23మంది గైర్హాజరు..

- ఉమ్మడి జిల్లాలో కొనసాగుతున్న డీఎస్సీ పరీక్ష
- మొత్తం 730మంది అభ్యర్థులకుగానూ 707మంది హాజరు
- కేంద్రాలను తనిఖీ చేసిన కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 19, ప్రభాతవార్త :** డీఎస్సీ పరీక్ష రెండో రోజు ప్రశాంతంగా కొనసాగింది. ఉమ్మడి జిల్లాలో ఉమ్మడి జిల్లాలో రెండు కేంద్రాలకుగానూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లి వద్ద ఉన్న ఫాతిమా విద్యాలయంలో షిఫ్ -1లో 12 మంది షిఫ్ట్-2లో ముగ్గురు గైర్హాజరు కాగా, ధర్మాపూర్ వద్ద ఉన్న జేపీఎన్‌సీఈలో షిఫ్ట్ -1లో ఏడుగురు, షిఫ్ట్-2లో ముగ్గురు గైర్హాజరయ్యారు. మొత్తం రెండు కేంద్రాల్లో కలిపి 23మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. మొత్తం 730మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 707 మంది హాజరయ్యారు. ఈమేరకు పరీక్షా కేంద్రాలను కేంద్రాలను శుక్రవారం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వెంకట నర్సింహారెడ్డి సందర్శించారు. ఆయన వెంట డీఈవో రవీందర్, జిల్లా అధికారులు ఉన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష నిర్వహణకు సంబంధించి ఎస్పీ జానకి ధరావత్ ఆధ్వర్యంలో కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. మొదటి విడుత ఉదయం 9గంటల నుంచి 11:30గంటల రెండో సెషన్ వరకు మధ్యాహ్నం 2గంటల నుంచి 4:30గంటల వరకు పరీక్ష కొనసాగింది. పరీక్ష సమయానికంటే 15నిమిషాలు ముందుగానే గేట్లు మూసేసారు.

## పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి..!!

- సీఎం రేవంత్‌రెడ్డివి పొంతనలేని మాటలు..
- రు.లక్ష రుణమాఫీ అందరు రైతులకు అందలేదు..
- భూత్పూర్‌లో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల..



భూత్పూర్‌లో విలేకరుల సమావేశంలో
మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**భూత్పూర్,జూలై 19,ప్రభాతవార్త :** సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్న మాటలకు అమలు పరుస్తున్న జీఓలకు పొంతన లేకుండా పోయాయని,నిబంధనలతో పనిలేకుండా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన భూత్పూర్‌లోని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆల మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 18నుంచి రైతుల ఖాతాల్లోకి రు.లక్ష రుణ మాఫీ డబ్బులు వేస్తున్నట్లు ప్రకటించిందని,కానీ ఈ రుణ మాఫీ అందరు రైతులకు అందలేదన్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసి న రైతు బంధును సీఎం రేవంత్‌రెడ్డి నిలిపివేసి రైతు బంధు నిధుల్ని రైతు రుణమాఫీకి ఆంక్షలు విధిస్తూ వినియోగిస్తున్నారని ఆరోపించారు.తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి సీఎం కేసీఆర్ రుణమాఫీ ద్వారా 39లక్షల మంది రైతులకు అబ్ధి చేకూర్చారని పేర్కొన్నారు.వర్షాకాలం ఆరంభం కాకముందే రైతు బంధు నిధులు నేరుగా రైతుల ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారని మాజీ ఎమ్మెల్యే - మిగతా4లో..

# రుణమాఫీతో రైతు నీరాజనాలు...

- అంకితభావంతో రైతు సంక్షేమం...
- రూ.2లక్షల రుణమాఫీ... ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం...
- రైతు మోములో చిరునవ్వు చూడటమే ప్రభుత్వ ధ్యేయం...
- కాడేద్దుల బండ్లతో ర్యాలీ...
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, జులై 19 ప్రభాతవార్త:**గత ప్రభుత్వాలు రైతన్నలను అభివృద్ధి పరిచి రైతన్నకు అండగా ఉంటామని మాయమాటలు చెప్పి రుణమాఫీ చేస్తామని కాలయాపన చేసి రైతన్న నోట్లో మట్టి కొట్టారే తప్ప రైతన్నల అభివృద్ధి కోసం పాటు పడిన దాఖలాలు లేవని, అలాంటి పార్టీలకు పుట్టగతులు లేకుండా తెలంగాణ రైతాంగం బుద్ది చెప్పిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎద్దేవా చేశారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో కాడేద్దుల బండ్లతో రైతులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ర్యాలీలో పాల్గొన్నారు. రూ. 2లక్షల రుణాలను మాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా నిర్వర్తిస్తూ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండి అహర్నిశలు ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేస్తుందని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయడంతో పల్లె పల్లెన రైతు సోదరులు సీఎం రేవంత్‌రెడ్డి,రెవెన్యూ మంత్రి భట్టి విక్రమార్కలకు పాలాభిషేకం, నీరాజనాలు పలుకుతూ రైతన్న ఆనందోత్సవాల్లో మునిగిపోయారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమంటేనే ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేరుస్తూ రైతు, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తూ వారి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. వరంగల్ డిక్లరేషన్ ప్రకారంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను నేరవేర్చి తెలంగాణ ప్రజల అకాంక్షను నేరవేరుస్తామని ఆయన పేర్కొన్నారు. రైతు రుణమాఫీతో రైతన్న మోములో చిరునవ్వును అందించామని, రానున్న కాలంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి రైతు అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నేరవేర్చడం లేదని, కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను ఆగం చేసేందుకు గల్లీల్లో తిరుగుతున్న నాయకుల మాటలను పట్టించుకోవద్దని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికి ప్రజల పక్షాన నిలబడి, ప్రజల, రైతుల



కాడేద్దుల బండిపై ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే

సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు బిడ్డ కావడంతో రైతు సమస్యలు తెలిసిన వ్యక్తి అని, రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్న మంత్రులందరు రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారు కావడంతో రైతు అభివృద్ధికి దోహద పడేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలకుల మాదిరిగా రోజుకో మాట మాట్లాడుతూ రైతన్నలను మోసగించి కాలం గడిపేందుకు ప్రయత్నం చేశారు తప్ప రాష్ట్ర అభివృద్ధి కానీ రైతలు అభివృద్ధికి నోచుకోలేదని ఆయన అన్నారు. అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నుంచి లింగాల చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా కాడేద్దులతో ర్యాలీ నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతాభివందనాలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ మహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది గంగాపురం రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశన్నయాదవ్, రమేష్‌రెడ్డి, మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం, కాంగ్రెస్ పార్టీ ఉప్పునుంతల మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, గౌరి శంకర్, చెన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన...

**- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**అచ్చంపేట, జూలై 19 ప్రభాతవార్త:** అచ్చంపేట మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజకార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రుణమాఫీ చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ముందుకు సాగుతున్నామని ఆయన గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి చొరవతో అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పర్చడంతో ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించి నల్లమల్ల ప్రాంత ప్రజలకు చేరువలో రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని నిరూపించుకుంటామని ఆయన పేర్కొన్నారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని రైతులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సయ్యయాదవ్, బుచ్చి రాములు, కాంగ్రెస్ నాయకులు రఘురాములు, అంతటి మల్లేష్; రాజేష్ అధికారులు తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన విద్య అందించాలి

**మోతి ఘనపూర్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన డీఈఓ**



**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 19 ప్రభాత వార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతి ఘనపూర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ ఆకస్మికంగా సందర్శించారు. తన సందర్శనలో తరగతి గదిలో విద్యార్థుల ప్రతిభా పాటవాలను పరిశీలించారు. ఐఎఫ్ఇ ప్యానెల్స్ ద్వారా అన్ని పాఠశాలలో విద్యా బోధన జరగాలని సూచించారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. తదుపరి ఉపాధ్యాయ బృంద సమావేశం నిర్వహించి, ఉపాధ్యాయులు పాఠశాల సమయం కంటే ముందు కనీసం 10 నిమిషాల ముందే రావాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఇవ్వాలని, వన మహోత్సవం నిర్వహించి పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ శంభూప్రసాద్ కార్యాలయ సిబ్బంది అబ్దుల్ హక్‌లు ఉన్నారు.

## రుణమాఫీ చేసి చరిత్రలో నిలిచిన సీఎం

**మండల కాంగ్రెస్ నాయకుడు పిట్ల శేఖర్**



**కోయిల్‌కొండ,జులై 19 ప్రభాతవార్త :** రైతులకు రుణమాఫీ చేసి సీఎం రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు పిట్ల శేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన కోయిల్‌కొండలో మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేసి దేశానికే ఆదర్శంగా సీఎం రేవంత్‌రెడ్డి నిలిచిపోయారని ఆయన అన్నారు. తెలంగాణలోని రైతులంతా సుభిక్షంగా ఉండాలని వారి సంక్షేమం కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రుణమాఫీ పథకం అమలు ద్వారా కేవలం ఆర్థిక వెసలుబాటు కల్పించడమే కాకుండా వారంతా నూతన ఉత్సాహంతో పని చేసి వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధించాలన్నారు. అప్పులు పెరిగిపోయి పుట్టెడు కష్టాల్లో ఉన్న రైతన్నల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది అన్నారు. నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి నేతృత్వంలో అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్ని అమలు చేసి ప్రజాపాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## నార్కోటిక్ డ్రగ్ డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు

**- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**




**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జులై 19 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డీజీపీ చేపట్టిన డ్రగ్స్, నార్కోటిక్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో బస్టాండ్ ఆవరణంతో పాటు కిరాణ షాపుల్లో డ్రగ్స్, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో ఆర్ఐ జగన్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా రిజర్వు పోలీసులతో విస్తృతంగా తనిఖీలు చేశామని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ముందస్తుగా తనిఖీలు చేపట్టి సాధ్యమైనంత వరకు డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రయత్నిస్తామని పేర్కొన్నారు.యాంటీ డ్రగ్ డే 26రోజు కలెక్టర్‌తో కలిసి ర్యాలీ నిర్వహించి జిల్లాలో యువత అందరికి డ్రగ్ మరియు నార్కోటిక్ వాడితే వచ్చే అనార్ధాలను వివరించడం జరిగిందని, తల్లిదండ్రులు తమపిల్లలను గమనిస్తూ జాగ్రత్తలు తీసుకొని బంగారు భవిష్యత్తును అందించాలని సూచించామని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తామని ఎస్పీ తెలిపారు.

## కృష్ణానది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**మక్తల్,జులై19 ప్రభాతవార్త:**రాబోయే రెండు,మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో మక్తల్ సర్కిల్ పరిధిలోని కృష్ణానది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మక్తల్ సిఐ జి. చంద్రశేఖర్ అన్నారు. భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని మక్తల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు.ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కిఫోన్‌చేసి సమాచారం అందించాలన్నారు.ముఖ్యంగా కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు చేపల వేటకు వెళ్లరాదని, పుట్టిల ద్వారా ప్రయాణం చేయరాదని, నదిలోకి సెల్ఫీ ఫొటోలకు, ఈత కొట్టడానికి వెళ్ళరాదని, తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలని సిఐ తెలిపారు. మక్తల్, మాగనూరు, కృష్ణ, ఉట్కూర్ మండలాల్లో ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెట్లకింద, పాడైన భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండవద్దని, విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్స్ ముట్టుకోరాదన్నారు. వాహనదారులు సైతం వాగులు, వంకలు, కాలువల ప్రమాదకర పరిస్థితిలో ప్రవహిస్తున్నప్పుడు వాటిని దాటకుండా జాగ్రత్త వహించాలన్నారు.

## మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కతలప్ప



**చిన్నచింతకుంట,జులై 19 ప్రభాతవార్త :** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జిఓ జారీ చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తెలిపారు. దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా చిన్నచింతకుంట మండలం కురుమూర్తి గ్రామానికి చెందిన మాజీ మండల పరిషత్ వైస్ ఎంపిపి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కతలప్ప యాదవ్‌ను నియమిస్తూ ప్రభుత్వం జిఓ జారీ చేసినట్లు ఆయన తెలిపారు. వీరితో పాటు మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్‌గా హనుమంతురెడ్డితో పాటు 16 మంది మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ జిఓ జారీ చేసినట్లు ఆయన తెలిపారు. దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా నియమించడంపై నూతన ఛైర్మన కతలప్పయాదవ్ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## బదిలీపై వెళ్లిన గురుకుల ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం



**మక్తల్,జులై19 ప్రభాతవార్త:**మక్తల్ మండలంలోని సంగంబండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న మాధవి ఇటీవల జరిగిన బదిలీ ప్రక్రియలో కొత్తకోటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జి.బలరాంరెడ్డి ఆధ్వర్యంలో ఆమెను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. గత ఆరేళ్లుగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్స్‌గా మాధవి అందించిన సేవలను ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రత్యేకంగా కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోత్స్న, సుధాకర్‌రెడ్డి, ప్రియాంక, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసి చరిత్ర సృష్టించడం..

**మోడీ పెద్ద పెద్ద కార్పొరేట్లకు బానిస**

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతుండు**

**రైతు సంబురాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి**



రైతు సంబురాల్లో పాల్గొన్న రైతులు



ట్రాక్టర్ ర్యాలీలో ఎమ్మెల్యే

**కొత్తకోట జులై 19 ప్రభాతవార్త :** రైతులకు 2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని రైతులు ఆనందంతో సంబురాలు చేసుకుంటున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మదనపురం మండల కేంద్రం నుండి కొత్తకోట వరకు రైతు రుణమాఫీ సంబరాల్లో భాగంగా రైతులు ట్రాక్టర్ల, ఎడ్లబండ్ల ర్యాలీలో ఉత్సాహంగా కొనసాగింది. మదనపురం మండల కేంద్రం నుండి కొత్తకోట చౌరస్తా వరకు రైతు రుణమాఫీని హర్షిస్తూ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో రైతులు, రైతు సంఘాల నాయకులు ట్రాక్టర్లు, ఎద్దుల బండితో ర్యాలీని నిర్వహించి ఘనంగా సంబరాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు, రైతులు కలిసి బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడారు. కేంద్రంలో పదేండ్ల పాలనను పూర్తిచేసుకున్న మోదీ ప్రభుత్వం దేశంలో పెద్ద, పెద్ద కార్పొరేటర్లకు లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసి బానిస అయ్యాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణామాఫీ ప్రారంభించడంతో మతిభ్రమించి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని, రైతులెవ్వరు ఆ దగుల్బాజీ మాటలు పట్టించుకోవద్దని తెలిపారు. దేశంలో రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీని చేయడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు ఇచ్చిన రుణమాఫీని రైతు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేశారని, ఆగష్టు 15 నాటికి రూ.2 లక్షల రుణం తీసుకున్న రైతులందరికీ మాఫీని చేస్తామన్నారు. రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పం అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల రుణాలు మాఫీ చేయడం దేశ చరిత్రలోనే గొప్ప విషయం అన్నారు, రుణమాఫీని ప్రారంభించిన జులై 18 రైతుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం ఏ ఒక్క రైతుకు రూపాయి రుణమాఫీ కూడా చేయలేదని, పైగా రైతులు అడిగిన కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా, వారి గొంతు నొక్కిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పదేండ్లు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం రూ.28 వేల కోట్ల రుణమాఫీ చేయలేక, ఇచ్చిన మాట నిలుపుకోలేక చేతులెత్తేశారని విమర్శించారు, రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ పూర్తవగానే త్వరలోనే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో వేస్తామని, ఇప్పటికే ఉచిత బస్సు హామీ, 500 కే సిలిండర్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని...ఆగష్టు నెల నుండి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాబు, సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు బోయేజ్, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిమపల్లి, నాగన్న, ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, చర్లపల్లి శేఖర్ రెడ్డి, అమర్ రెడ్డి, రాములు యాదవ్, మోహన్ రెడ్డి, కృష్ణ, జగదీష్, టిసి నాగన్న, హన్మన్ రావు, నరేందర్ సాగర్, ఆంజనేయులు సాగర్, సాయిలు యాదవ్, అంజన్న యాదవ్, శ్రీకాంత్, కానాయపల్లి గోకరయ్య, శివ యాదవ్, రాయిని పేట్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న స్వప్నం నేరవేరిన వేళ...

**- ఆనందోత్సవంలో అన్నదాత...**

**- సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు కృతజ్ఞతలు**

**- కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మందా పాండురంగారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మందా పాండురంగారెడ్డి

**వంగూరు, జూలై 19 ప్రభాతవార్త:**ఎన్నో ఏళ్లుగా రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్న తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నేరవేర్చి గత ప్రభుత్వాల అసమర్థతను తెలియజేస్తూ రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు నిరూపించారని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మందా పాండురంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వంగూరు మండలం మిట్టసదగోడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణల చిత్రపటాలకు క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల అభ్యున్నతి కోసం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పర్చేందుకు రైతు సాగుచేసే పంటలను పండించేందుకు బ్యాంకుల్లో తమ పట్టా పాసు పుస్తకాలను తాకట్టు పెట్టి తెచ్చుకున్న రుణాలను తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్న రైతన్న కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీని చేసి రైతు కుటుంబాలకు భరోసాను కలిపించేందుకు మేమున్నామని హామీని నేరవేర్చడంతో రైతన్న స్వప్నం నేరవేరి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తూ నీరాజనాలు పలుకుతున్నారని ఆయన పేర్కొన్నారు. అనాడు వైఎస్ ప్రభుత్వం, నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంతోనే రైతులకు ఏక కాలంలో రుణమాఫీ సాధ్యమైందని, రైతులకు భరోసా కలిగిందని ఆయన గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు నల్లమల్ల ప్రాంత బిడ్డలు కావడంతో ఈ ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామీగా నిలిపేందుకు ప్రత్యేక దృష్టి సారించారని ఆయన గుర్తు చేశారు. నల్లమల్ల ప్రాంతంలో జీవిస్తున్న ప్రజల ఆరోగ్య సమస్యలను తీర్చేందుకు సీబీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యాంప్‌లను నిర్వహించి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య ప్రాణాలను కాపాడుతూ ఈ ప్రాంత ఆపద్బాంధవుడిగా డాక్టర్ వంశీకృష్ణ పేరొందుతూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు, జంగయ్య, ఆంజనేయులు, మహేష్, జగన్, చిన్నయ్య, బాలస్వామి తదితరులు ఉన్నారు.

### కస్తూర్బా పాఠశాల మౌలిక వసతులకు

# రూ.20లక్షలు మంజూరు: మంత్రి జూపల్లి



మంత్రికి పూలబొకే ఇచ్చి ఆహ్వానిస్తున్న కస్తూర్బా విద్యార్థులు ఉపాధ్యాయులు

**వీపనగండ్ల జులై 19 ప్రభాతవార్త :** కస్తూర్బా పాఠశాల మౌలిక వసతుల అవసరాల కోసం 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం నాడు వీపనగండ్ల మండల కేంద్రానికి వచ్చిన ఆయన కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని మౌలిక వసతులను అడిగి ఆ పాఠశాల ఎస్ఓ అరుణ అక్కడి విద్యార్థులకు ఉపాధ్యాయులను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మౌలిక వసతులకు సంబంధించి 20 లక్షల రూపాయలు తక్షణమే మంజూరు చేయడం జరుగుతుందని దానికి సంబంధించిన ప్రొసీడింగ్ కూడా రిలీజ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంకా వారు ఆయనకు కస్తూర్బా పాఠశాలలోని సమస్యలను తెలియజేశారు. దానితో ఆయన మిగతా అవసరాలకు సంబంధించి ఏమైనా ఉన్నా కూడా పిల్లలకు ఆట స్థలం కానీ గదులు కానీ మరుగుదొడ్లు తదితర వాటిపైన ప్రత్యేక దృష్టితో నిధులు కేటాయించి సహకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఇచ్చిన పైసలు సరిపోకపోతే మళ్లీ కూడా ఇస్తానని విద్యార్థినులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి అవకాశాలను ఎంచుకోవాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించినప్పుడే తల్లితండ్రుల సహకారం మీ భవిష్యత్తు బాగుటుందని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు రాధా అకౌంటెంట్ రాధిక, మమత, స్వరూపిణి, జ్యోతి, అనిత, రేణుక మంత్రికి పూలబొకే ఇచ్చి సన్మానించారు. అంతకన్నా ముందు వారి సమస్యలతో ఆయనకు వినతి పత్రం అందజేశారు.

# దేవరకద్రలో వాసవిమాతకు పంచామృతాభిషేకం..

**- ఘనంగా పల్లకిసేవ - అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**



వాసవిమాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

**దేవరకద్ర,జులై 19 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిదేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవకార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేకకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.

**ఘనంగా కుంకుమార్చన...** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

### రుణమాఫీ విషయంలో రైతులు

## సైబర్ నేరస్తుల వలలో పడొద్దు : ఎస్సై శ్రీనివాసరావు



ఎస్సై శ్రీనివాస్‌రావు

కెటిదొడ్డి,జులై 19 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీని అదునుగా తీసుకొని సైబర్ నేరస్థులు బ్యాంకుల పేరుతో, వాట్సాప్ ప్రొఫైల్ ఫోటోలో బ్యాంకు లోగోలతో వాట్సాప్‌లో బ్లూ కలర్‌లో కొన్ని మోసపూరితమైన లింకులు పంపి మోసాలకు పాల్పడుతున్నారు. అటువంటి వారి పట్ల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కెటిదొడ్డి మండల ప్రజలకు కెటిదొడ్డి ఎస్సై శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా వ్యక్తులు సైబర్ నేరగాళ్లు పంపిన లింక్‌లు టచ్ చేసిన లేక డౌన్‌లోడ్ చేసుకున్న వారి వాట్సాప్ సైబర్ నేరగాళ్ల కంట్రోల్‌కు వెళ్లి పోతుందన్నారు. అంతే కాకుండా కాంటాక్టులో ఉన్న ప్రతి ఒక్కరికి మనం పంపినట్లే తప్పుడు మెసేజ్ వెళ్తున్నదన్నారు. తద్వారా మీకు తెలిసిన వాళ్ల నుంచి మీ పేరుతో డబ్బులు పంపించమని వాట్సప్ ద్వారా కోరుతున్నారని తెలిపారు. గుర్తు తెలియని బ్లూ కలర్ లింకులను గాని లేదా ఏపీకే ఫైల్ కానీ డౌన్‌లోడ్ చేసుకుంటే, సైబర్ నేరస్తులు మీ గూగుల్, ఫోన్‌పే, యూపిఐ ఐడీల ద్వారా మీకు తెలియకుండానే డబ్బులు దోచేసే ప్రమాదం ఉందన్నారు. ఏపీకే ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చేయొద్దన్నారు. ఏదైనా కారణంతో వాట్సాప్ అకౌంట్ పని చేయకుంటే వెంటనే వాట్సాప్ అప్లికేషన్‌ని డిలీట్ చేసి మళ్ళీ కొత్తగా డౌన్‌లోడ్ చేసుకుని ఆక్టివేట్ చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ సైబర్ మోసాలకు గురయితే ఎప్పుడైనా వెంటనే 1930కి కాల్ లేదా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యుసైబర్‌కాం.జిఓవి.ఇన్‌లో రిపోర్టు చేస్తే అంత త్వరగా డబ్బులు సైబర్ చేతిలో పడకుండా కాపాడే అవకాశం ఉంటుందని ఎస్సై శ్రీనివాస్‌రావు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అయిజ జులై 19 ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే విజయుడు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం పర్యటించి ఆయా గ్రామాలలో గల లబ్ధిదారులకు నేరుగా సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మేడికొండ గ్రామానికి చెందిన ఎస్‌జి మినాక్షికి30వేల రూపాయల చెక్కు, రాజపురం గ్రామానికి చెందిన గోవిందమ్మకు 60వేల చెక్కు , కొత్తపల్లి గ్రామానికి చెందిన జానకమ్మకు 32 వేల చెక్కు, భూంపురం గ్రామానికి చెందిన బి.నాగరాజుకు లక్ష రూపాయల చెక్కు, ఉత్తనూర్ గ్రామానికి చెందిన ఎండి సాయిదా బేగంకు 26వేల చెక్కు, ఏక్లాసుపురం గ్రామానికి చెందిన సుభద్రమ్మకు 58 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా వారి దగ్గరికి వెళ్లి నేరుగా అందించడం జరిగింది. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు వావిలాల రంగారెడ్డి, ఎక్లాసుపురం నరసింహారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు, ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు శిక్షణ

**ఉపాధి కల్పనాధికారి ప్రియాంక వెల్లడి**

**గద్వాల ప్రతినిధి జులై 19 ప్రభాతవార్త:** గద్వాల జిల్లాలోని 18 నుండి 30 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతకు హైదరాబాద్, గద్వాలలోని వివిధ కంపెనీలలో శిక్షణ మరియు ఉపాధి కల్పిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పనా అధికారి డా.ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉపాధి కల్పనాశాఖ ఈ నెల 22న బిసి స్టడీ సర్కిల్ గద్వాల్ నందు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొను నిరుద్యోగులు యస్‌యస్‌సి , ఇంటర్, డిగ్రీ ఎలక్ట్రీషియన్ ఐటిఐ ఎలక్ట్రీషియన్/ఇతర చదివిన వారు అర్హులు అని, ఇందులో సెలెక్టు అయిన వారికి శిక్షణ అనంతరం హైదరాబాద్, గద్వాలలోని కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎస్ఎస్‌సి, ఇంటర్ , డిగ్రీ ఎలక్ట్రీషియన్ ఐటిఐ , ఎలక్ట్రిషియన్ ఇతర దగ్గర అర్హత గల వారికి ప్రార్ధమ్ ఫౌండేషన్ కంపెనీ గద్వాల, హైదరాబాద్ నందు, ఇంటర్, డిగ్రీ అర్హత గల వారు వినూత్న ఫర్టిలైజర్స్ కంపెనీ గద్వాల, కర్నూల్ జిల్లాల నందు ఉద్యోగావకాశం కనిపిస్తున్నట్లు తెలిపారు.

## కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం



**మక్తల్,జులై19 ప్రభాతవార్త:**పట్టణంలోని కేరళ టెక్నో స్కూల్‌లో శుక్రవారం నుంచి ప్రత్యేకంగా కరాటే శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు పాఠశాల డైరెక్టర్ మీరా తెలిపారు. విద్యార్థులను మంచి క్రమశిక్షణలో ఉంచడంతో పాటు వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి కరాటే శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.ఈసందర్భంగా కరాటేలో మెళకువలను డ్రాగన్ కరాటే క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు షాలం బిన్ ఉమర్ విద్యార్థులకు తెలియజేశారు. కరాటే కోచ్‌లు సి.అమ్రేష్, కె.అంజన్‌ప్రసాద్, మొహ్మద్ సలీం, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కొండేరులో నివాళులర్పించిన నాయకులు

**ఇటిక్యాల జులై 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన మంద జమన్న అనారోగ్య కారణంగా మృతి చెందారు. శుక్రవారం విషయం తెలుసుకున్న అల్లంపూర్ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జి మంద శ్రీనాథ్, శంకరమ్మ సేవాదళం ట్రస్టు చైర్మన్ పోతురాజు సోమనాద్రి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట వీరన్న, అయ్యన్న, బీచుపల్లి మంద యోహాన్, జాకీర్ పాష, తదితరులు పాల్గొన్నారు.

## అయిజ పెద్దవాగు వంతెనపై పెద్ద రంద్రం

### రంద్రంపై తాత్కాలిక ప్రమాద సూచిక ఏర్పాటు



**అయిజ జులై 19 ప్రభాతవార్త:** అయిజ పట్టణం నుంచి కర్నూల్‌కి వెళ్లే రహదారిలోపెద్దవాగు వంతెన మీద పెద్ద రంద్రం పడింది. దీంతో వాహనాలు రాక పోవడం కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదం జరగక ముందే అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయం గమనించిన స్థానిక పిటివి రిపోర్టర్ తులసిరామ్ నడిగడ్డ జర్నలిస్టు సేవా సమితి సభ్యుడు సోసల్ మీడియాలో వైరల్ చేసి తన వంతు కృషితో అట్టి రంద్రం పై తాత్కాలిక ప్రమాద సూచిక ను ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిరంద్రం పూడ్చి వేసి వాహనదారుల ను ప్రయాణికులను ప్రమాదం నుండి కాపాడాలని వాహనదారులు కోరారు.

## రైతులకు ట్రాక్టర్ అందజేత



**మక్తల్ టౌన్, జులై 19 ప్రభాతవార్త:** మక్తల్‌లో ఐచర్ ట్రాక్టర్ ర్యాలీ షోరూమ్ వారు మక్తల్ వీధుల గుండా ట్రాక్టర్‌ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక రైతుల అవసరాలకనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్దతులను సులభంగా చేయడానికి ఈ ఐచర్ 480 ఫోర్‌వీల్ డెమో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇందులో ఐచర్ షోరూం ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు సతీష్ మాచిరాజు మక్తల్ షోరూ అధినేత ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక రైతుల అవసరాలకనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులను సులభంగా చేయడానికి ఈ ఐచర్ 480 ఫోర్‌వీలర్ వ్యవసాయ పనులకు ఎంతో అను కూలంగా ఉంటుందని వారు తెలిపారు. అదేవిధంగా మక్తల్ నియోజకవర్గ రైతులకు ఐచర్ ట్రాక్టర్లను డెలివరీ కూడా చేశారు.

## ఖాజకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



ఖాజ భౌతిక కాయం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్, జులై 19, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ నాల్గోవార్డుకు చెందిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు మొహ్మద్ సాధిక్ సోదరుడు మొహ్మద్ ఖాజ గురువారం ఆనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెల్సుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం భూత్పూర్‌లోని మృతుని నివాసానికి చేరుకుని ఖాజ మృత దేహం వద్ద శ్రద్దాంజలి ఘటించి, నివాళులర్పించారు. మృతి వివరాలను మృతుని సోదరుడు సాధిక్‌ను మాజీ ఎమ్మెల్యే ఆల అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు నాయకులు మనెమోని సత్య నారాయణ, టి మురళిధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, సత్తూర్ చంద్రశేఖంగౌడ్, మూస సాయిలు, మొల్గరనర్సింహులుగౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్, పులుగుర్ల మల్లేష్, గడ్డం రాములు, ఆగిరి సత్యం, మైనార్టీ నాయకులు మొహ్మద్ ఆహ్మద్, మొహ్మద్ ఖదీర్, మొహ్మద్ ఖాజ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం



కంటి వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న దృశ్యం


**వెల్దండ, జులై19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎవీఆర్ గార్డెన్‌లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నుంచి ప్రారంభమైన కంటి వైద్య శిబిరం ఈ నెల 27 వరకు కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలతో పాటు కంటి శుక్లాలకు ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరు చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రముఖ వైద్య నిపుణులు శంకర్ నేత్రాలయ వైద్య బృందాన్ని తీసుకొచ్చి మన ప్రాంత ప్రజలకు కంటి వైద్య సేవలుఅందిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు300 మందిని పరిశీలించి 100 మందికి అద్దాలు, 20 మందికి ఆపరేషన్లకు, 15 మందికి చెన్నైలోని నేత్రాలయానికి రెఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నేత్రాలయ మెంబర్ అరుణ్‌కుమార్, నాయకులు రచ్చ శ్రీరాములు, వెంకట్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, ఫౌండేషన్‌సభ్యులు మల్లయ్య, రమేష్‌నాయక్, కొండలుయాదవ్, అభినవ్‌రెడ్డి, యూసుఫ్‌బాబా, శ్రీపతి, శేఖర్, కొండల్‌రెడ్డి, మల్లేష్, రఘు, అల్లాజీ, రాహుల్, మహేష్, భాస్కర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న టూరిజం శాఖ ఎండి



**ఇటిక్యాల జులై 19 ప్రభాతవార్త:** అల్లంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ అమ్మవారిని రాష్ట్ర టూరిజం శాఖ ఎండి ప్రకాష్ రెడ్డి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ఈవో పురంధర్ కుమార్ ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు .అదేవిధంగా ప్రసాద్ స్కీం కింద నిర్మిస్తున్న భవనాలను ఆయన పరిశీలించారు నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో భవనాలను పూర్తి చేసేలా చూడాలని అధికారులను ఈఓ ను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో అధికారులు. ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు .

## వలస కుటుంబాల పిల్లలు బడిలో చేరిక



**భూత్పూర్, జులై 19, ప్రభాతవార్త:** పొట్టచేత పట్టుకుని బీహార్ నుంచి వలస వచ్చి జీవనాన్ని సాగిస్తున్న వలసవాదుల బడి ఈడు కల్గిన ఆరుగురు పిల్లల్ని శుక్రవారం భూత్పూర్ క్లస్టర్ సెక్రటరీ దస్తయ్య, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఠాగూర్‌లు వారు పనిచేసే ప్రదేశానికి వెళ్లి వలసవాదులకు నచ్చచెప్పి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. నిరక్షరాస్యులైన వలసవాదులకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, వారికి సరైన కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు సన్నద్ధం చేశారు. బడి ఈడు పిల్లలు, వారి తల్లితండ్రులకు సరైన తర్ఫీదునిచ్చి వారిని ఒప్పించి బడిలో చేరేందుకు సిద్ధం చేసిన భూత్పూర్ క్లస్టర్ సెక్రటరీ దస్తయ్య, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఠాగూర్, క్లస్టర్ హెచ్‌ఎం ఆనందమ్మ లను మండల విద్యాధికారి నాగయ్య అభినందించారు.

## 10 నిమిషాల ముందే పాఠశాలకు చేరుకోవాలి

- ◆ అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి
- ◆ మధ్యాహ్న భోజన నాణ్యతగా అందించాలి
- ◆ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వెంకట నరసింహారెడ్డి
- ◆ ఎనుగొండ పాఠశాల ఆకస్మిక తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న నరసింహారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 19 ప్రభాతవార్త:** పాఠశాల సమయం ప్రారంభాని కంటే పది నిమిషాల ముందుగానే ఉపాధ్యాయులు పాఠశాలకు చేరుకోవాలని కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వెంకట నరసింహారెడ్డి సూచించారు. మహబూబ్‌నగర్‌లోని ఏనుగొండ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అందరూ కూడా పాఠశాల సమయం కంటే కనీసం 10 నిమిషాల ముందే పాఠశాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించేలా తరగతుల నిర్వహణను చేపట్టాలని సూచించారు. అందరు విద్యార్థులు ప్రార్థన సమయాని కంటే ముందే పాఠశాలకు చేరుకునేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులందరికి అన్ని పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించి సమాజ భాగస్వామ్యాన్ని పాఠశాలకు ఆహ్వానించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనము పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన శుచికరమైన భోజనం అందించాలని, మధ్యాహ్న భోజన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా వంట ఏజెన్సీ వారికి సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పురోగతిని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని పాఠశాలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. తదుపరి జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న డీఎస్సీ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ వెంకట నరసమ్మ, సీఎంఓ బాలు యాదవ్ బైకాని, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సంకల్ప బలంతో నిత్య పూజలు

- ◆ అతిరుద్ర యాగంతో సుభిక్షం
- ◆ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



స్వామి వారి ఆశీస్సులు తీసుకుంటున్న ఎమ్మెల్యే దంపతులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై19 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాగ హోమాలతో సుభిక్షం, సంపూర్ణ ఆరోగ్యాలు ఏర్పడుతాయని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చండీహోమం నిర్వహించగా ఎమ్మెల్యే దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించేందుకు చేపట్టిన ఆయుత చండీ యాగం దిగ్విజయం పూర్తి చేసేందుకు తమ వంతు సహయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. హోమయాగాల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులతో పాటు అన్ని రకాల దోషాలు తొలుగుతాయని, సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 7 నుంచి 15 రోజుల పాటు అట్టహసంగా పూజా కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దోషాలు తొలగిపోయేందుకు, వివాహలు జరగని వారికి, సంతానం కలుగని వారి కోసం ప్రత్యేకంగా యాగం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## అంటువ్యాధుల నివారణకు ప్రజలు సహకరించాలి




వర్షంలోనూ డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు

**ఆత్మకూర్ జులై 19 ప్రభాతవార్త:** ప్రస్తుత వర్షాకాలం సీజన్లో అంటూ వ్యాధులు ప్రబలకుండా పట్టణ ప్రజలకు పాలక మున్సిపాలిటీకి సంపూర్ణ సహకారం అందించాలని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు విజ్ఞప్తి చేశారు. ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు పట్టణంలోని మున్సిపల్ నాల్గవ వార్డులో అధికారులు వైద్య సిబ్బంది ఇతర సిబ్బందితో కలియ తిరుగుతూ అంటువ్యాధుల నివారణ కోసం కోసం ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. కాలనీలోని ఆయా వీధులకు చెందిన ప్రజలు మురుగునీరు దరిచేరనీయకుండా నీటి నిలువ కొనసాగించకుండా తక్షణమే నీటిని పారబోయాలని తద్వారా దోమల నివారణ చేయడమే కాకుండా అంటువ్యాధులను దూరం చేసిన వారు అవుతారని వారు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న డ్రైడే కార్యక్రమానికి ఆత్మకూర్ పట్టణ ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని చైర్మన్ కమిషనర్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాల్గవ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి, ఆరో వార్డు కౌన్సిలర్ యాదమ్మ ,వైద్య సిబ్బంది ,ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆంఎఫ్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**శ్రీరంగపురం జులై 19 ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజురైన ఆర్ధిక సహాయాన్ని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు మా ప్రభుత్వం సీఎం సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్ధిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదలకు ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమము అనంతరం రంగనాయక స్వామిదేవాలయం రోడ్డులో మొక్కలను నాటిని ఎమ్మెల్యే వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటడాన్ని ప్రజలంతా సామాజిక బాధ్యతగా భావించాలని, మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెక్కులు అందుకున్న లబ్దిదారులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్

### ఫిట్స్ వచ్చిన బాలుడి మెరుగైన వైద్యానికి జిల్లా కేంద్రానికి తరలింపు



ఫిట్స్ వచ్చిన బాలుడికి మెరుగైన వైద్యానికి జిల్లా కేంద్రానికి తరలిస్తున్న దృశ్యం

**బిజినేపల్లి, జులై 19 ప్రభాతవార్త :** కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేస్తున్న సమయంలోనే సాంఘిక గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న పెద్దాపురం గ్రామానికి చెందిన విద్యార్థి తల్లి తన కొడుకును చూసేందుకు రెండు సంవత్సరాల మనుమడు సాహసతో కళాశాలకు వచ్చిన సందర్భంగా ఆ బాలుడికి ఆకస్మికంగా ఫిట్స్ రావడంతో ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. అదే సమయంలో జిల్లా కలెక్టర్ అక్కడే ఆసుపత్రి తనిఖీ చేస్తూ ఆ విద్యార్థిని గమనించి వివరాలు అడగగా తన అక్క కొడుకును ఫిట్స్ రావడంతో ఇక్కడికి తీసుకురావడం జరిగిందని కలెక్టర్‌కు తెలుపగా వెంటనే స్పందించిన కలెక్టర్ జనరల్ ఆసుపత్రిలో స్కానింగ్ నిర్వహించి వెంటనే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సూచించారు. అదే సమయంలో అంబులెన్స్ గంగారం వెళ్లడంతో బిజనపల్లి తహసిల్దార్ కారులోనే నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ ఆదేశించారు. బాలుడి వెంట తహసిల్దార్‌ను, వైద్య సిబ్బందిని నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి పంపించారు. తక్షణ ఖర్చుల కోసం కలెక్టర్ 1000 నగదును ఆ మహిళకు అందజేశారు. పూర్తి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నాగర్‌కర్నూల్ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీరాములు, డా॥ శివకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ఆంజనేయులు, ఫార్మసిస్టు రాధ, ఎఎన్‌ఎం శ్వేత తదితరులు ఉన్నారు.

## క్రిస్టియన్ కాలనీలో అమ్మమాట, అంగన్‌వాడీ బాట



**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై19 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో శుక్రవారం మోనప్పగుట్ట 3, క్రిస్టియన్ కాలనీ టీచర్లు అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ అంగన్‌వాడిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్‌వాడి టీచర్లు మాట్లాడుతూ రెండేళ్లు నిండిన పిల్లలకు ప్రతి ఒక్కరూ ప్రైవేట్ స్కూళ్లకు కాకుండా అంగన్‌వాడి కేంద్రాలకు పంపాలని కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ సిజె బెనహర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రెండేళ్లు నిండిన చిన్నారులకు అంగన్‌వాడి కేంద్రాలకు పంపాలని తద్వారా వారికి పౌష్టికాహారంతో పాటు మెరుగైన విద్య అందుతుందన్నారు. ఈ అవకాశాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కమ్యూనిటి ఆర్గనైజర్ దేవమ్మ, ఆర్‌పి దివ్య, అంగన్‌వాడి టీచర్లుపద్మ, చంద్రకళ, కళారంజని, సువర్ణ, లలిత పాల్గొన్నారు.

## కొత్త అడివమ్మకు నివాళి

**జడ్చర్ల, జులై 19 ప్రభాతవార్త:** స్వతంత్ర సమరయోధుడు కీ॥శే॥ కొత్త రాములు సతీమణి కొత్త అడివమ్మ (95) అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఆమె దశదిన కార్యక్రమం నిర్వహించగా పట్టణానికి చెందిన పలువురు రాజకీయ వివిధ రంగాలకు చెందిన హాజరై నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సంగీత నాటక అకాడమి చైర్మన్ బి. శివకుమార్, పెద్ది పెంటయ్య, ఇంజనీర్ నరసింహులు, టిఆర్ఎస్ నాయకులు శ్రీశైలం యాదవ్, చాంద్‌ఖాన్, యాదగిరి, టైగర్ నర్సింలు, వెంకటేష్, అడ్వకేట్ శివకుమార్, అశోక్, జనార్ధన్, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, ప్రముఖులు టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు, పుర ప్రముఖులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఉమ్రా యాత్రికులకు ఘన సన్మానం

**కొత్తకోట జులై 19 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ నివాసంలో పవిత్ర ఉమ్రా యాత్రలో భాగంగాకొత్తకోట పట్టణానికి చెందిన మౌలానా అస్లం జావేద్, అలీబాబా, అలీం, ఆంజత్, కార్పెంటర్‌పాషాలు పవిత్ర మక్కా.. మదీనాకు వెల్తున్న శుభ సందర్భంలో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ కౌన్సిలర్లతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా మైనోద్దిన్, పద్మ అయ్యన్న, చీర్ల నాగన్న సాగర్, ఒల్గుమన్ తిరుపతయ్య, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, తహేసీన్ వహీద్ అలీ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ సాజిద్ అలీ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి తాహేర్ బాబా, 15వ వార్డు యూత్ అధ్యక్షులు ఎండి సాదిక్, పట్టణ మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎండి షకీల్, క్యూఆర్ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు షబ్బీర్ అహ్మద్, తన్వీర్ తదితరులుపాల్గొని ఉమ్రాయాత్రికులకు శాలువతో పూలమాలతో సన్మానించి పవిత్రఉమ్రాయాత్రికులకు శాలువతో..పూలమాలతో సన్మానించిపవిత్ర ఉమ్రాయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## నేను బిఆర్ఎస్ ఇంఛార్జ్ రేసులో లేను

### పార్టీ అధిష్టానంకు గద్వాల్, అలంపూర్‌లపై పూర్తి స్పష్టత ఉంది

### స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్



**గద్వాల ప్రతినిధి జులై, 19 ప్రభాతవార్త:** నడిగడ్డ బిడ్డగా ఈ ప్రాంత రాజకీయాల్లో గుణాత్మక మార్పు కోసం ప్రయత్నం చేసే క్రమంలో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బీఫా మ్ ఆశించిన విషయం వాస్తవమే అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, తెలిపారు. అందులో భాగంగా ఎన్నో ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొన్నాను అన్నారు. అనంతరం రాజకీయ పరిణామాలు, ప్రత్యక్ష ఎన్నికల వ్యవస్థ గద్వాల్ రాజకీయ పరిస్థితులు నాలాంటి వాడికి సరిపోవనే స్పష్టమైన అవగాహనతోనే, ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీలో ఉండాలనే ఆలోచనను మనస్ఫూర్తిగానే విర మించుకున్నారని తెలిపారు. ఈ నేలపై పుట్టిన బిడ్డగా, నడిగడ్డ సమగ్ర అభివృద్ధిలో ఆరోగ్యకర మార్పు కోసం మాత్రమే నా వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్న అన్నారు. జై నడిగడ్డ యువత లాంటి స్వచ్ఛంద సంస్థతో పాటు వివిధ పద్దతుల్లో, ఈ ప్రాంత పురోగతి కోసం పనిచేస్తున్న అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే ఇప్పుడు కూడా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు, నడిగడ్డలోని బిఆర్ఎస్ శ్రేణులుసమన్వయం చేస్తు, నేను ఇంచార్జి రేసులో లేను అని స్పష్టం చేశారు. అలాగే భవిష్యత్తులో గద్వాల్ నియోజకవర్గ పార్టీ టికెట్ రేసులో కూడా ఉండనే ఉండను అన్నారు. ఈ నా మనోగతాన్ని ఇటీవల గద్వాల్‌లో జరిగిన సమావేశంలో కూడా స్పష్టం చేశారు అన్నారు. అయితే నడిగడ్డలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల్లో గులాబీ జెండా ఎగరడానికి కచ్చితంగా నేను క్రియాశీలక పాత్ర నిర్వర్తిస్తా అన్నారు. బిఆర్ఎస్ నాయకుడిగా అది నాబాధ్యతని, పార్టీ శ్రేణులు మీడియా మిత్రులు, నా శ్రేయోలాభిలాషులకు స్పష్టత కోసమే ఈ సమాచారం ఇస్తున్నాను అన్నారు. చాలా మంది ఆత్మీయులుపోన్‌లు చేస్తుండటం వల్ల వ్యక్తిగతంగా అందరికి సమాధానం ఇస్తున్నా మీడియా మిత్రులు కూడా మీ విధుల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వార్తలు వ్రాసే సందర్భంలో నా ఈ అభిప్రాయం గమనించాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధిష్ఠానంకు గద్వాల్, అలంపూర్ లపై సమగ్రమైన అవగాహన ఉంది. పార్టీ గెలుపుకుదోహదపడే నియకత్వాన్నే కేసీఆర్, కేటీఆర్‌లు ముందుముందు ప్రకటిస్తారు అన్నారు.

## వెల్కిచర్లలో పశువులపై చిరుతదాడి



చిరుత దాడిలో మృతి చెందిన గేదెలను పరిశీలిస్తున్న కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

**భూత్పూర్, జులై 19, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామం లో గురువారం రాత్రి చిరుత దాడిలో గ్రామ రైతులకు చెందిన గేదెలు, మేకలు హతమయ్యాయి. విషయం తెల్సుకున్న భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వెల్కిచర్ల గ్రామా నికి వెళ్లి చిరుత దాడిలో ప్రాణాలు కోల్పోయిన గేదెలు, మేకల యజమానుల్ని స్వయంగా కలిసి జరిగిన సంఘటనా వివరాల్ని అడిగితెల్సుకున్నారు. చిరుత వెల్కిచర్ల, మద్దిగట్ల, మొల్గర శివారు పొలాల్లో సంచరిస్తున్నట్లు తమకు సమాచారం అందిందని, ఈ గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కేసిరెడ్డి సూచించారు. ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాలమేరకు తాను అటవీశాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వార్డు ఆఫీసర్‌కు తీవ్రగాయాలు

**భూత్పూర్, జులై 19, ప్రభాతవార్త:** శుక్రవారం సాయంత్రం భూత్పూర్ పట్టణ పరిధిలోని అమిస్తాపూర్ కల్వర్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ పదో వార్డు ఆఫీసర్ సైదమ్మకు తీవ్రగాయాలయ్యాయి. వార్డ ఆఫీసర్ సైదమ్మ విధులు ముగించుకుని శుక్రవారం సాయంత్రం స్కూటీపై మహబూబ్‌నగర్‌కు వెళ్తున్న క్రమంలో బైక్‌పై రోడ్డును దాటేందుకు వెళ్లే నర్సింహ్మ బైక్ వార్డు ఆఫీసర్ సైదమ్మ స్కూటీని ఢీకొట్టగా నర్సింహ్మ కాలు విరిగినట్లు తెలు స్తోంది. కాగా వార్డు ఆఫీసర్ సైదమ్మ ముఖానికి, తలకు స్వల్పగాయలైనట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వీరిరువురిని చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వార్డు ఆఫీసర్ సైదమ్మను మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డితో పాటు ఇతర వార్డు ఆఫీసర్లు, సిబ్బంధి జిల్లా ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు. తమ వార్డు ఆఫీసర్ సైదమ్మకు మెరుగైన వైద్యం అందించాలని కమిషనర్ సురేందర్‌రెడ్డి ఆసుపత్రి వైద్యుల్ని కోరారు. ప్రమాదంపైభూత్పూర్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతి



**వీపనగండ్ల జులై 19 ప్రభాతవార్త:** సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో వీపనగండ్ల గ్రామానికి శుక్రవారం నాడు వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు మండలంలో ఉన్న ప్రజా సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి తెలిపారు. మాట్లాడుతూ సింగోటం గోపాల్దిన్నె లింకు కెనాల్ భూ నిర్వాసితులకు ఎకరాకు 30 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు, వీధిలైట్లు వెలగడం లేదని, ప్రభుత్వ స్కూల్లో టీచర్స్ లేక విద్యార్థులు ఆందోళనలో గురవుతున్నారని, వెంటనే టీచర్స్‌ను నియమించాలని, ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన డాక్టర్స్, సిబ్బంది లేక రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని, మీరు స్పందించి డాక్టర్స్, సిబ్బందిని నియమించాలని కోరారు. గోపాల్దిన్నె గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, పాసుబుక్కు ఉన్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలి, అర్హులైన వారికి ఫించన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి మంత్రి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, మండల నాయకులు సర్పంచ్ ఆరు మౌలాలి, మండల నాయకులు నాయకులు రామచంద్రయ్య గౌడ్, రాముడు, ముత్యాలు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, రామకృష్ణ, లక్ష్మణ్, వీపనగండ్ల ప్రజలు పాల్గొన్నారు.

